www.aksharadarbar.com
సోమవారం 26, ఫిబ్రవరి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :25 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

వరంగల్ రేంజ్ ఐజీగా రంగనాథ్..

నార్కోటిక్ ఎస్పీ గా శరత్ చంద్ర పవార్.. ఐపీఎస్ ల బదిలీలు..

అక్షర దర్బార్, వరంగల్ : తెలంగాణ ఐపీల బదిలీలు జరిగాయ. వరంగల్ రేంజ్ ఐజీగా రంగనాథ్ ను నియమించగా.. నార్కోటిక్ ఎస్పీగా శరత్ చంద్ర పవార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, రంగనాథ్ వరంగల్ సీపీ గా పనిచేశారు. భూ కబ్జాదారులపై ఉక్కు పాదం మోపారు.

సామిల్.. స్మగ్లింగ్

02

- యథేచ్ఛగా కలప దందా..
- పట్టా భూముల్లోని కర్ర పర్మిషన్ పేరుతో బిజినెస్
- ఏజెంట్లను నియమించుకుని ఇంటి నిర్మాణాలకు తరలింపు
- కలప స్మగ్లర్లతో కలిసి సామిల్స్ ఓనర్ల అక్రమాలు
- ఓ యాజమాని మృతి చెందినా.. ఆ సామిల్ లైసెన్స్ రెన్యువల్
- ఈ వ్యవహారానికి దన్నుగా నిలుస్తున్న 'వెంకన్న'
- ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో చిత్రవిచిత్రాలు..
- చోద్యం చూస్తున్న అటవీశాఖ ఉన్నతాధికారులు. .

కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండా పోతున్నది. సామిల్స్ లో టేకు, నాన్ టేకు కట్ చేయాలంటే నిబంధనలు ఉన్నాయి. కానీ, నిబంధనలు తోసిరాజని నాన్ టేకు సామిల్స్ యజమానులు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాన్ టేకు సామిల్ లో టేక్ కట్ చేసేందుకు అటవీశాఖ నుంచి ప్రత్యేకంగా పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. నాన్ టేకు విషయంలో పట్టాభూముల్లోని చెట్లు నరకడానికి అటవీశాఖ నుంచి అనుమతి తప్పనిసరి. అయితే సామిల్స్ వ్యాపారులు కొందరు అవేవి పట్టకుండా నిబంధనలకు విరుద్ధంగా టేకు కలప కట్ చేయడంతోపాటు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ తంతు అంతా ఓ సెక్షన్ అధికారి కనుసన్నల్లో జరుగుతున్నది. అంతేకాదు, ఆ సెక్షన్ అధికారి సామిల్స్ నుంచి 'మామూలు' తీసుకుని అటు వైపు ఏ అటవీశాఖ అధికారి వెళ్లకుండా మ్యానేజ్ చేస్తున్నారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

బీఆర్ఎస్ వీడనున్న బాలిరెడ్డి

- కాంగ్రెస్ లో చేరేందుకు నిర్ణయం
- రెండు రోజుల్లో ముహూర్తం

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి రోజురోజుకి వలసలు పెరుగుతున్నాయి. పరకాల శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నేతలు కొందరు కారు దిగి హస్తం పార్టీలో చేరారు. తాజాగా ఇదే నియోజకవర్గంలోని గీసుకొండ మండలానికి చెందిన మరియాపురం గ్రామ సర్పంచి, పారిశ్రామిక వేత్త అల్లం బాలిరెడ్డి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఆయన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో రెండు రోజుల్లో హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీలో ఆ పార్టీ పెద్దల సమక్షంలో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. అల్లం బాలిరెడ్డి బీఆర్ఎస్ లో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వివిధ రంగాల్లో రాణిస్తూ తనదైన ముద్ర వేశారు.

- అక్షర దర్బార్, వరంగల్

02

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం

మున్సిపల్, రిజిస్ట్రేషన్ల శాఖలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు

2020 భూముల క్రమబద్ధీకరణ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లక్షలాది మంది దిగువ, మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేసే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 2020లో ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలల పాటు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

– అక్షర దర్బార్, హైదరాబాద్

సీఐలు, ఎస్ఐల బదిలీ

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్ స్పెక్టర్లు,14 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు.

03

వరంగల్ రైల్వే స్టేషన్ కు కొత్త హంగులు

- అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి
- రూ.25.41 కోట్లతో మౌలిక వసతులు, పచ్చదనం, పరిశుభ్రత..
- పనులను ప్రారంభించిన ప్రధాని మోదీ

04



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సామిల్..
స్మగ్లింగ్
యథేచ్ఛగా కలప దందా..

- పట్టాభూముల్లో కర్ర పర్మిషన్ తో కలప రవాణా
- ఏజెంట్ల నియమించుకునే ఇంటి నిర్మాణాలకు కలప తరలింపు
- కలప స్మగ్లర్లతోనే సంబంధాలు..
- ఓ యజమాని మృతి చెందినా.. సామిల్ కు లైసెన్స్ రెన్యువల్
- ఈ తంతు అంతే.. అంతా ఆ సెక్షన్ ఆఫీసర్ కనుసన్నల్లోనే..
- ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో చిత్రవిత్రాలు..
- చోధ్యం చూస్తున్న అటవీశాఖ ఉన్నతాధికారులు.

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి : కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండా పోతున్నది. సామిల్స్ లో టేక్, నాన్ టేక్ కట్ చేయాలంటే నిబంధనలు ఉన్నాయి. కానీ, నిబంధనలు తోసిరాజని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సామిల్ లో టేక్ కట్ చేసేందుకు అటవీశాఖ నుంచి ప్రత్యేకంగా పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. నాన్ టేక్ విషయంలో పట్టాభూముల్లో చెట్ల నరకడానికకి అటవీ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. అయితే కొందరు సామిల్ వ్యాపారులు అవేవి పట్టకుండా నిబంధనలకు విరుద్ధంగా కలప కట్ చేయడంతోపాటు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ తంతు అంతా ఓ సెక్షన్ అధికారి కనుసన్నల్లో జరుగుతున్నది. అంతేకాదు, ఆ సెక్షన్ అధికారి సామిల్స్ నుంచి 'మామూలు' తీసుకుని అటు వైపు ఏ అటవీశాఖ అధికారి వెళ్లకుండా మ్యానేజ్ చేస్తున్నారు.

ఏజెంట్లను నియమించుకుని తరలింపు..

సామిల్స్ కు వచ్చిన కలపను గృహ నిర్మాణాలకు తరలిస్తున్నారు. ఇక్కడ నాన్ టేక్ కర్రను కోయ డానికి అనుమతి ఉన్నా... కొంతమంది స్మగ్లర్లతో కుమ్మక్కై కలప దందాకు తెర లేపారు. ఇక్కడ ఇంటికి సంబంధించిన దర్వాజలు, కిటికీలు, తలుపులు, పర్నీచర్ తయారు చేసి నగరానికి తరలిస్తున్నారు. సామిల్స్ కలప కోయడానికి అటవీశాఖ అనుమతి ఉండాలి. కానీ, ఈ ఇక్కడి సామిల్స్ యాజమానులు పట్టించుకోరు. ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో ఓ అధికారి నెలనెలా ఒక్కొక్క మిల్లు నుంచి డబ్బులు తీసుకొని ఆ మిల్లుల వైపు ఎవరూ వెళ్లకుండా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

కలప స్మగ్లర్లతో సంబంధాలు..

ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో సామిల్స్ కు కలప అక్రమ రవాణా చేసే ముఠాలతో సంబంధాలు ఉన్నాయి. వీరు అటవీలో నుంచి గుట్టు చప్పుడు కాకుండా కలపను సామిల్స్ కు తరలిస్తారు. ఇక్కడి కలపను గృహ నిర్మాణాల కోసం తరలిస్తారు. మరో విషయం ఏమిటంటే గృహ నిర్మాణాదారులకు సామిల్స్ యాజమానులకు మధ్య అనుసంధానం చేయడానికి ఏజెంట్లను నియమించుకున్నారు. ఇంటికి కలప కావాలనుకునేవారు ఏజెంట్లను, ఆసెక్షన్ అధికారిని సంప్రదిస్తే చాలు ఇంటి నిర్మాణానికి సంబంధించిన కలప అంతే సెట్ చేస్తారు. కలప అమ్మకాన్ని బట్టి ఏజెంట్లు కమీషన్ ఇస్తారు. అంతేకాదు, ఈ ఏజెంట్లు గృహనిర్మాణాదారుల వద్దకు కమీషన్ తీసుకోవడం కొసమెరుపు.

యజమని మృతిచెందినా.. లైసెన్స్ రెన్యూవల్..

ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో చిత్రవిచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. కలప దందా ఓ ఎత్తు అయితే, ఇక్కడ మరో కోణం బయట పడింది. ఈ సెక్షన్ పరిధిలో మూడు సామిల్స్ ఉంటాయి. ఇందులో ఒక మిల్లు యాజమానికి మృతిచెందాడు. అయినప్పటికి చనిపోయిన వ్యక్తి పేరిట ఆ సామిల్ ను రెన్యువల్ చేసి నడుపుతున్నారు. సామిల్స్ యాజమానులు కలప స్మగ్లర్లతో చేతులు కలిపి దందా చేస్తున్నా.. అటవీశాఖ ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండటం విమర్మలకు తావిస్తోంది..

పట్టాభూముల్లో చెట్లు నరకాలంటే..

పట్టా భూముల్లో చెట్లను నరకాలంటే ఆ భూమికి సంబంధించిన రైతు అటవీశాఖకు దరఖాస్తు చేసుకోవాలి.. వారు పర్మిషన్ ఇస్తే చెట్లను నరికాలి. అయితే, ఇక్కడ ఏం జరుగుతుందంటే.. రైతుల పేరిట పర్మిషన్ తెచ్చుకుని చెట్లను నరికి సామిల్ కి తరలించి అక్కడ కలప రూపంలో తరలిస్తున్నారు. అయితే, సామిల్స్ హన్మకొండకు సమీపంలో ఉండే ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో జరుగుతుంది. అయినప్పటికీ అటవీశాఖ అధికారులు పట్టంచుకోకకపోవడం విమర్మలకు తావిస్తోంది.

నిరూపయోగంగా నడికూడ
తహసీల్ కార్యాలయం

- పశువుల ఆస్పత్రిలో నిర్వహణ
- పట్టించుకోని అధికారులు
- ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజల డిమాండ్

అక్షర దర్బార్, పరకాల : లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు వాడకం లేక నిరుపయోగంగా మారుతున్నాయి. ఒకపక్క ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో, శిథిల భవనాల్లో నిర్వహిస్తూ ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ అన్ని హంగులతో నిర్మించిన భవనాలను మాత్రం ఉపయోగించకుండా నిరుపయోగంగా మారుస్తుండడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దీంతో నిరుపయోగంగా మారిన భవనాలు ఇటు శిథిలావస్థలోకి మారడమే కాకుండా అటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

నడికూడ మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.కోటి 20 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టగా, నిధులు సరిపోక పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో మరో రూ.80 లక్షల నిధులను కేటాయించగా మొత్తం రూ.రెండు కోట్ల వ్యయంతో తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పూర్తి చేశారు. దీంతో నూతన భవనాన్ని ఎన్నికలకు ముందు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. కానీ, అన్ని హంగులతో కార్యాలయ భవనం పూర్తయినప్పటికీ సిబ్బంది, అధికారులు మాత్రం వెళ్లకుండా ఉండడంతో కార్యాలయానికి తాళం వేశారు. దీంతో నూతన కార్యాలయం కాస్తా బూత్ బంగ్లాగా మారి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. అయితే నూతనంగా నిర్మించిన భవనంలో విద్యుత్ సరఫరా లేని కారణంగానే అందులోకి వెళ్లడం లేదని అధికారులు చెబుతుండడం గమనార్హం.. దీంతో అన్ని కోట్లు వెచ్చించి నిర్మించిన భవనానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడమేంటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయం పశువుల ఆస్పత్రిలో కొనసాగుతోంది. అంతేకాకుండా ఎంపీడీవో కార్యాలయం సైతం ప్రైమరీ పాఠశాలలో కొనసాగుతుండడంతో విద్యార్థులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారుల ముందు మొరపెట్టుకుంటున్నారు..

పోలీస్ స్టేషన్ లేని ఏకైక మండలం..

నూతన మండలాలు ఏర్పడినప్పుడు పరకాల నియోజకవర్గంలో మొట్టమొదటగా ఏర్పడిన మండలం నడికూడ మండలం. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు మండలానికి వచ్చినప్పటికీ పోలీస్ స్టేషన్ మాత్రం నడికూడకు రాలేదు. మండలంలో శాంతిభద్రతలు తలెత్తినప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సేవలు అవసరం ఉన్న సమయంలో పరకాలకు వెళ్లి రావాల్సిందేనని మండల ప్రజలు వాపోతున్నారు. మండలానికి పోలీస్ స్టేషన్ ఉంటే మండల ప్రజలందరికీ రక్షణగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఉన్నతాధికారులు స్పందించి నడికూడ మండల అభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుకుతున్నారు.

బీఆర్ఎస్ వీడనున్న బాలిరెడ్డి

- కాంగ్రెస్ లో చేరేందుకు నిర్ణయం
- రెండు రోజుల్లో ముహూర్తం

అక్షర దర్బార్, వరంగల్: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి రోజురోజుకి వలసలు పెరుగుతున్నాయి. పరకాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నేతలు కొందరు కారు దిగి హస్తం పార్టీలో చేరారు. తాజాగా ఇదే నియోజకవర్గంలోని గీసుకొండ మండలానికి చెందిన మరియాపురం సర్పంచ్, పారిశ్రామిక వేత్త అల్లం బాలిరెడ్డి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఆయన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో రెండు రోజుల్లో హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. అల్లం బాలిరెడ్డి బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వివిధ రంగాల్లో రాణిస్తూ తనదైన ముద్ర వేశారు. వ్యవసాయదారుడిగా 1980లో ఉత్తమ రైతు అవార్డు పొందారు. 1983లో నిర్మల నోట్ బుక్స్ కాటేజీ ఇండస్ట్రీ స్థాపించారు. 1992లో స్మాల్ స్కిల్ ఇండస్ట్రీ నెలకొల్పి ఉత్తమ చిన్న తరహా పరిశ్రమ అవార్డును కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. ఆయన నిర్మల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. 2016-19 వరకు నిర్మల ఆరోగ్య కేంద్రం, నిర్మల మెగా కేంద్రం, వృద్ధుల వికాస కేంద్రం వంటివి స్థాపించారు. 2019 ఫిబ్రవరి 2న మరియాపురం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. గ్రామంలో పేదలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందిస్తూ చదువులో ప్రోత్సహిస్తున్నారు. గ్రామ సర్పంచుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా బాలిరెడ్డి అవార్డులను కైవసం చేసుకున్నారు. గతంలో బాలిరెడ్డి తెలుగుదేశం పార్టీలో పరకాల నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేశారు. వరంగల్ ఆటోనగర్ ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీస్ చైర్మన్ గా పనిచేశారు. ఆ సమయంలో చంద్రబాబునాయుడు పిలుపుతో బాలిరెడ్డి టీడీపీలో చేరి క్రియాశీలకంగా పనిచేశారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో ఉన్న అనుబంధంతో ఆయన కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తన అనుచర గనంతో సిద్ధమైనట్లు సమాచారం.

ఎస్సెస్సీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశపు హాల్లో విద్యా, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, సమాచార, మున్సిపల్, విద్యుత్, వైద్య, రవాణా, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. షెడ్యూలు ప్రకారం పరీక్షలకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 117 పాఠశాలల నుంచి 1781 బాలురు, 1766 మంది బాలికలు మొత్తం 3547 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. ఇందుకు గాను జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఒకేనషల్ థియరీ పార్టు 1, 2 పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకునేందుకు రూట్ల వారీగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఈవో రాంకుమార్, డీపీఆర్వో శ్రీనివాస రావు, డీఎంహెచ్వో డాక్టర్ మధుసూదన్, రవాణా అధికారి సమదాని తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..

- **28 నుంచి పరీక్షలు**
- **ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు**
- **జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్**

ఇంటర్మీడియెట్ జిల్లా విద్యాధికారి శ్రీనివాస్

అక్షర దర్బార్, జనగామ : ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన కలెక్టరేటు లోని డీఐఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 9140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మొదటి సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు మొత్తం 3166, వొకేషనల్ విద్యార్థులు 1197 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రెండవ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు 3578, వొకేషనల్ విద్యార్థులు 1198 మంది పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే హాల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్, మాథెమాటికల్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు వివరించారు. నోటు బుక్కులు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో జనగామ మండలానికి (10,) నర్మెట్టకు ఒకటి, స్టేషన్ ఘనపూర్ లో 3, జాఫర్ ఘడ్ లో ఒకటి, పాలకుర్తిలో ఒకటి, కొడకండ్లలో ఒకటి, దేవరుప్పులలో ఒకటి మొత్తం 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలకు 14416 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త..

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సైబర్ నేరగాళ్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్బీఐ ముద్రించిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టరును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ స్టేషన్లలో, రైల్వే స్టేషన్లలో కేబుల్ వైర్లతో బిగించిన చార్జింగ్ సాకెట్లలో ఫోన్ ఛార్జింగ్ పెడితే మీ వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల బారిన పడే ప్రమాదం ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు ఓటీపీ, ఇతర వ్యక్తిగత వివరాలు అడిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచిరించినా, అనుమానితులు తారసపడినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎల్.తిరుపతి, పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

సీఐలు, ఎస్సైల బదిలీ

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్ స్పెక్టర్లు,14 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. దుగ్గొండి, పర్వతగిరి, ధర్మసాగర్ ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్, రాజగోపాల్, విశ్వేశ్వర్, సీఎస్బీ ఇన్ స్పెక్టర్ మహేందర్ బదిలీ అయిన నలుగురిలో ఉన్నారు. శ్రీనివాస్ పర్వతగిరి సర్కిల్, రాజగోపాల్ దుగ్గొండి సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నియమితులయ్యారు. 14 మంది ఎస్సైల్లో మిల్స్ కాలనీ, పర్వతగిరి, పరకాల, వీఆర్, సంగెం, టాస్క్ ఫోర్స్, హనుమకొండ, ధర్మసాగర్, కాజీపేట ట్రాఫిక్, సీసీఎస్, షీటీం ఎస్సైలు ఉన్నారు.

అడ్మిన్ అడిషనల్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి

అక్షర దర్బార్, వరంగల్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ అదనపు డీసీపీగా ఎన్.రవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల్ జిల్లా అడిషనల్ గా విధులు నిర్వహిస్తున్న అదనపు డీసీపీ రవి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు. 1991 పోలీస్ విభాగంలో చేరి ఎస్సై, సీఐగా మెదక్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. అనంతరం డీఎస్పీగా సంగారెడ్డి, హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో పనిచేశారు. గతేడాది అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు.
కాగా, సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల ప్రజల నుంచి వచ్చిన 52 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. శాఖల వారీగా పెండింగులో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజా భవన్ నుంచి సిఫార్సు చేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

అక్రమ కేసులు పెడితే ఊరుకోం..

- **28న ఆత్మకూరులో ధర్నా....**
- **బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి**
- **మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, అక్షర దర్బార్ : బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం హనుమకొండలోని తన నివాసంలో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చితకబాదిన కేసులో వరంగల్ పోలీస్ కమిషనర్ సమగ్ర దర్యాప్తు కోసం ఆదేశించారని, సంబంధిత పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోకుంటే ఈ నెల 28న ఆత్మకూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, సంగెం జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, దామెర వైస్ ఎంపీపీ ఎండీ జాకీర్ అలీ, నాయకులు గోల్కొండ శ్రీనివాస్, కన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

27న రాష్ట్ర మహాసభ

అక్షర దర్బార్, వరంగల్ : ఐఎన్టీయూసీ 7852 అనుబంధ సంఘం ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం 3194 రాష్ట్ర మహాసభలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఎంజీఎం బ్రాంచి వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ తెలిపారు. సోమవారం ఎంజీఎం లో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలోని రెడ్డి సంఘం భవనంలో నిర్వహించనున్న మహాసభకు ఉమ్మడి జిల్లా నుంచి సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఎన్ హెచ్ ఎం, ఆయుష్, ఏఎన్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 104 వాహన సేవలను పునరుద్ధరించాలని, జీవో 142 రద్దు చేయాలని కోరారు. పెండింగ్ డీఏ విడుదల చేయాలని, పీఆర్సీ ప్రకటించాలన్నారు. ఖాళీగా ఉన్న పారామెడికల్ పోస్టులను భర్తీ చేయాలని, స్థానికత ఆధారంగా జీవో 317 పై సమీక్ష చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి ప్రీతి, రాజ్యలక్ష్మి శైలజ, అనీష్, బిల్లా నవీన్, సిద్దయ్య చారి, రతన్ సింగ్, సునీల్, యాకూబ్ బీ తదితరులు పాల్గొన్నారు.

వర్చువల్ గా ప్రారంభిస్తున్న పీఎం మోడీ

వరంగల్ రైల్వే స్టేషన్ లో పాల్గొన్న ఎంపీ దయాకర్, మండలి వైస్ చైర్మన్, మేయర్

వరంగల్ రైల్వే స్టేషన్ కు కొత్త హంగులు

- అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి
- పనులను వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

అక్షర దర్బార్, వరంగల్: ఉత్తర, దక్షిణ భారతావనికి వారధిగా పిలుచుకునే వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో సరికొత్త హంగులను సంతరించుకుంటోంది. ఇప్పటికే పర్యాటక ప్రాంతాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పథకం కింద రూపురేఖలు మారిన వరంగల్ రైల్వే స్టేషన్ ఇప్పుడు అమృత్ రైల్వే స్టేషన్ గా డెవలప్ కాబోతుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీం ద్వారా రూ.25.41 కోట్లతో మౌలిక వసతులు, పచ్చదనంతో కూడిన పరిశుభ్రత, ఆహ్లాద పరిచేలా ఈ రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్కీం కింద రాష్ట్రంలో వరంగల్ రైల్వే స్టేషన్ తో పాటు మరో 14 రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, అభివృద్ధి పనులను, పూర్తయిన ఆర్వోబీలు, అండర్ పాస్ లను సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. కాగా, వరంగల్ రైల్వే స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ పసునూరి దయాకర్, శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కాంగ్రెస్ నేత గుండేటి నరేంద్ర కుమార్ తో పాటు పలుపార్టీల నేతలు, రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

గెలుపోటములు సహజం

- పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్షంగా పనిచేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, వచ్చే పార్లమెంటు, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మొగుళ్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం పరకాలలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి

ఊకల్ వద్ద అదుపుతప్పిన బైక్

చల్లా శ్రీనివాస్ (ఫైల్)

అక్షర దర్బార్, గీసుకొండ: రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఊకల్ గ్రామం వద్ద జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ఆర్మీ జవాన్ చల్ల శ్రీనివాస్(32) ఆదివారం తన భార్య భవానితో కలిసి బైక్ (బుల్లెట్) పై సంగెం మండలం చింతలపల్లి గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. అదే రోజు రాత్రి చల్లా శ్రీనివాస్ తన భార్యతో కలిసి వరంగల్ కు బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో ఊకల్ గ్రామం వద్ద బైకు అదుపుతప్పి కిందపడింది. ఈ ఘటనలో శ్రీనివాస్, అతని భార్య భవాని తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆర్మీ జవాన్ శ్రీనివాస్ మృతి చెందగా, ఆయన భార్య చికిత్స పొందుతోంది. శ్రీనివాస్ కు ఇద్దరు కొడుకులు ఉన్నారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ పోలీసులు తెలిపారు.

బాధితులకు అండగా ఉండాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజలకు, బాధితులకు అండగా ఉంటూ, ఫిర్యాదులపై వెంటనే విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా దివాస్ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 16 మంది నుంచి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ప్రజాదివాస్ లో బాధితుల ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంతో పాటు, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించేవారిపై, మహిళలపై నేరాలు, దాడులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ కిరణ్ ఖరే అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం గుడ్ న్యూస్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై కీలక నిర్ణయం

అక్షర దర్బార్, వరంగల్: 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 31లోగా దరఖాస్తులు చేసుకున్న వారి లే-అవుట్లు క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు తప్ప ఇతర లే-అవుట్లను క్రమబద్ధీకరించనుంది. తాజా నిర్ణయంతో 20 లక్షల మంది దిగువ, మధ్య తరగతికి చెందిన వారికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం వెల్లడించింది.

పరకాల చైర్మన్ పదవి గౌడ కులస్తులకే ఇవ్వాలి

గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర సారంగపాణి

చిర్ర సారంగపాణి

అక్షర దర్బార్, పరకాల : పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గౌడ కులస్తులకే ఇవ్వాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర సారంగపాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గౌడ సొసైటీని ఏర్పాటు చేసి తగిన ప్రాధాన్యత ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. పరకాల నియోజకవర్గంలో 38వేల మంది గౌడ ఓటర్లు ఉన్నారని, నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నటువంటి గౌడులకు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు.

నేడు హన్మకొండకు మేడారం హుండీలు

అక్షర దర్బార్, హన్మకొండ : మేడారం సమక్క-సారలమ్మ మహా జాతర దిగ్విజయంగా ముగిసింది. దీంతో అధికారులు నేడు మేడారం నుంచి హుండీలను హన్మకొండకి తరలించనున్నారు. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈనెల 29 నుంచి హుండీలను లెక్కించనున్నారు. మేడారం జారతలో మొత్తం 512 హుండీలను అధికారులు ఏర్పాటు చేశారు. పది రోజుల పాటు లెక్కింపు కొనసాగనుంది.

మెడికల్ కాలేజీలో.. త్వరగా పనులు చేపట్టాలి..

- కలెక్టర్ భవేష్ మిశ్రా
- మెడికల్ కాలేజ్ నిర్మాణ స్థలం పరిశీలన..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి భూపాలపల్లి మెడికల్ కళాశాల నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అర్అండ్ బీ అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ రామప్ప కాలనీలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కేటాయించిన 22 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన ఆర్అండ్ బీ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమిని చదును చేసి చుట్టూ బౌండరీలు ఏర్పాటు చేయాలని, వెంటనే టెండర్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టి సకాలంలోనే బిల్డింగ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేష్ తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా